# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.25-05-2018 శుక్రవారం సాయంత్రం గం.04-30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 21-05-2018. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/91- ది.04-05-2018 శుక్రవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/92- విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములోని వివిధ స్టేడియములు, స్విమ్మింగ్ పూల్స్ మరియు యితర క్రీడా ప్రాంగణముల యందు వివిధ పనులు అనగా శుభ్రపరచుట, కాపలా విధులు నిర్వర్తించుటకుగాను 10 మందితో కూడిన 'రాజీవ్ స్విమ్మింగ్ పూల్ సి.యం.ఇ.వై.గ్రూప్' మరియు 12 మందితో కూడిన 'పండు యువజన సంఘం సి.యం.ఇ.వై.గ్రూప్' లను వరుసగా 2004, 2005 సంవత్సరములలో నగరపాలక సంస్థ UCD విభాగము ద్వారా నియమించడమైనది. వీరికి అదనముగా మరో ఇద్దరు వర్కర్లను కాంట్రాక్టు పద్ధతిపై నియమించుట జరిగినది. సదరు 24 మంది వర్కర్లు (12+10+2=24) నియామకపు తేది నుండి నగరపాలక సంస్థ క్రీడా విభాగము నందు వివిధ ప్రదేశములలో పని చేయుచున్నారు. కాలక్రమేణా వీరిలో ఇద్దరిని క్రమశిక్షణా చర్యలలో భాగముగా తొలగించగా మరొక ఇద్దరు మరణించడం జరిగినది. కావున ప్రస్తుతము మొత్తము 20 మంది వర్కర్లు మాత్రమే వివిధ క్రీడా ప్రాంగణములలో పని చేయుచున్నారు. వీరి యొక్క కాలపరిమితి మార్చి-2018 నాటికి ముగిసినది. కావున, వీరి యొక్క కాలపరిమితిని మరొక సంవత్సర కాలము అనగా ఏప్రిల్-2018 నుండి మార్చి-2019 వరకు పొడిగించుచూ వీరి వేతనముల కొరకు మనిషి ఒక్కింటికి రూ.11,000/-ల చొప్పున 20 మందికి నెల ఒక్కింటికి రూ.2,20,000/-ల చొప్పున ఒక సంవత్సరమునకు అగు వ్యయము రూ.26,40,000/-లు ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

ఆ విధముగా పైన తెలియపరచిన గ్రూపుల యొక్క సభ్యులు స్పోర్ట్స్ (క్రీడలు) భాగం నందు వివిధ పనులు అనగా శుభ్రపరచుట, శానిటేషన్, కాపలా విధులు నిర్వహించుచున్నారు. సదరు గ్రూపు సభ్యులు ఎవరూ క్రీడా పనులలో భాగం పంచుకోవటంలేదు. కావున, వీరి వేతనముల కొరకు మనిషి ఒక్కింటికి రూ.11,000/-ల చొప్పున 20 మందికి నెల ఒక్కింటికి రూ.2,20,000/-ల చొప్పున ఒక సంవత్సరమునకు అగు వ్యయము రూ.26,40,000/-లు ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.Sports-116044/2015)

3/93- పట్టణ ప్రణాళికా విభాగము నందు 1 టౌన్ మరియు 2 టౌన్ ఏరియాలకు రెండు ఎంక్రోచుమెంట్ వ్యానులపై పనిచేయు సిబ్బందిని 1. బంగారు తల్లి మదర్ థెరిస్సా సొసైటీ (రిజిష్టరు నెంబరు .134/12) వారు మరియు 2. ఉమా మహిళా డ్వాక్వా (గూపు, 77-94-12, రాధానగర్, పాయకాపురం, విజయవాడ -15 అను పేర్లు గల రెండు (గూపులు వారికి మార్చి 2018 తో కాల పరిమితి ముగిసినది.

విజయవాడ అభివృద్ధి లో భాగంగా చేయు రోడ్డు విస్తరణ, అనధికార నిర్మాణముల తొలగింపు మరియు అనధికార పోస్టర్లు, బ్యానర్లు తొలగింపు మొదలగు పట్టణ ప్రణాళికా విభాగము నందు సంబంధిత పనులు నిర్వర్తించుటకు గాను 30 మంది సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిలో వినియోగించవలసి వున్నది. కావున ఏప్రిల్ 2018 నుండి మార్చి 2019 వరకు వారి సేవలను వినియోగించుటకు అగు నెలకు మొత్తము వ్యయము రూ.2,70,000/-లు చొప్పున 12 నెలలకు మొత్తము రూ. 2,70,000/- x 12 = రూ.32,40,000/-లు మొత్తం కావలసివున్నది..

కావున, మొత్తము వ్యయము రూ.32,40,000/-లు మంజూరు చేయుటకు మరియు టెండరు పద్ధతిలో 30 మంది సిబ్బందిని తీసికొనుటకు స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుతూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి2-144689/2015)

4/94- విజయవాడ నగర పాలక సంస్థ నందు మొత్తము 29 ఎలక్ట్రీషియన్ గ్రేడ్ –2 పోస్టులు కలవనియూ, సదరు పోస్టులలో ప్రస్తుతము 5 గురు ఎలక్ట్రీషియన్ గ్రేడ్- 2 గా పనిచేయుచుండగా మిగిలిన 24 పోస్టులు ఖాళీగా వున్నవనియూ సదరు పోస్టుల నందు నియమింపబడుటకు ఐ.టి.ఐ (ఎలక్ట్రీషియన్) ట్రేడ్ టెస్ట్ లేదా ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ విభాగములో డిప్లొమో అర్హతగా నిర్దేశింపబడియున్నదనియూ, సదరు పోస్టులు భర్తీ చేయుటకు గాను విజయవాడ నగర పాలక సంస్థ నందలి వివిధ హోదాలలో పనిచేయుచున్న అర్హతగల అభ్యర్ధుల వివరముల ప్రకారము తాత్కాలిక సీనియారిటీ జాబితాను ప్రచురించి అభ్యంతరములు కోరగా, సీనియారిటీ జాబితాపై ఎటువంటి అభ్యంతరములు అందియుండనందున ఈ క్రింది తెలిపిన 5గురు అభ్యర్ధుల పేర్లతో కూడిన సీనియారిటీ లిస్టును ఖరారు పరచడమైనది.

| వరుస నెం. | పేరు | హోదా | పుట్టిన తేది | విధులలో చేరిన తేది | సామాజిక వర్గము | విద్యార్హతలు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | బి. నాగార్జున | ఆర్.జి. యం. | 10-08-1985 | 10-06-2009 | హిందూ గౌడ బి.సి.(బి). | ఎస్.ఎస్.సి. ఐ.టి.ఐ. (ఎలక్ట్రీషియన్) | - |
| 2 | ఇ. రవి కిరణ్ | ఆఫీసు సబార్డినేట్ | 09-09-1984 | 05-06-2014 | కాపు, (ఓ.సి) | బి.కాం., ఐ.టి.ఐ. (ఎలక్ట్రీషియన్) డిప్లొమా ఇన్ డి.సి.ఏ | క్రిమినల్ కేసు పెండింగ్ లో ఉన్నందున ప్రొబేషన్ డిక్లేర్ చేయబడనందున పదోన్నతికి అర్హత లేదు. |
| 3 | యం. మహేష్ బాబు | హెల్పర్ | 19-04-1989 | 09-06-2014 | మాల (ఎస్.సి.) | ఎస్.ఎస్.సి. ఐ.టి.ఐ. (ఎలక్ట్రీషియన్) | - |
| 4 | కె. లీల కృష్ణ | హెల్పర్ | 30-04-1995 | 09-06-2014 | మాల (ఎస్.సి.) | ఎస్.ఎస్.సి. డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ | - |
| 5 | యం. రతన్ ప్రసాద్ | హెల్పర్ | 24-06-1982 | 10-06-2014 | మాదిగ (ఎస్.సి.) | ఎస్.ఎస్.సి. ఐ.టి.ఐ. (ఎలక్ట్రీషియన్) | - |

ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రమోషన్ లలో ఆయా క్యాడర్లలో SC,ST అభ్యర్థుల ప్రాతినిధ్యము వరుసగా 15% మరియు 6% లకు తగ్గకుండా నిర్వహించవలసియున్నదనియూ మరియు పై విధముగా మంజూరు చేయబడిన 29 ఎలక్ట్రీషియన్ గ్రేడ్ – 2 పోస్టులకుగాను 4 పోస్టులకు SC సామాజిక వర్గ అభ్యర్థులు మరియు 2 పోస్టులకు ST సామాజిక వర్గ అభ్యర్థులు ఉండవలసియున్నదనియూ, ప్రస్తుతము SC అభ్యర్థులు మరియు ST అభ్యర్థులు ఎవరూ సదరు కేడర్ నందు లేనందున, అర్హత గల జాబితాలో గల ముగ్గురు SC కేటగిరి అభ్యర్థులకు పదోన్నతి కల్పించవచ్చును. ST కేటగిరీ అభ్యర్థులు ఎవరూ లేనందున, ప్రభుత్వము వారు జి.వో.ఎం.ఎస్. నెం.2, సోషల్ వెల్ఫేర్ (SW.ROR1) డిపార్టుమెంటు, తేది.09-01-2004 నందు జారీ చేసిన ఉత్తర్వుల ననుసరించి సదరు పోస్టులను సీనియారిటి మరియు అర్హతల ప్రకారము భర్తీ చేయవచ్చునని సూచించుచూ పై ప్యానల్ లో గల 5గురు అభ్యర్థులలో 2 వ అభ్యర్థి అర్హత కలిగినప్పటికీ క్రిమినల్ కేసు పెండింగులో వున్న కారణముగా వారి ప్రొబేషన్ డిక్లేర్ చేయబడనందున 2వ అభ్యర్థి మినహా మిగిలిన 4గురు అభ్యర్థులకు పదోన్నతి కల్పించుటకు అనుమతి కోరుచున్న ఆఫీసు వారి సూచనను చదవడమైనది.

(Rc.C5-132263/2017)

5/95- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 ఇంజనీరింగ్ విభాగములో ఎ.ఇ.-1 వాటర్ సప్లై వారి పరిధిలోని మంచినీటి పైపులైన్లు లీకేజీల మరమ్మతులు నిర్వహణకు మరియు త్రాగు నీటి నాణ్యతను పరిశీలించుటకు అవసరమైన శాశ్వత సిబ్బంది లేనందున క్రింద తెలియచేయబడిన కాంట్రాక్టు లేబరుతో వాటర్ సప్లై నిర్వహించబడుచున్నది.

| | | | | |
|---|---|---|---|---|
| ఎ.ఇ.-1 వాటర్ సప్లై- | - | అన్ స్కిల్డ్ లేబరు | - | 20 |
| | - | **మొత్తము** | - | **20** |

సదరు ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లై అగ్రిమెంట్ ది.31-03-2018 వ తేదీతో ముగియుచున్నది. ది.01-04-2018 వ తేది నుండి ది.31-03-2019 వ తేది వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు (12 నెలలు) గాను 20 మంది కాంట్రాక్టు లేబరు ఎ.ఇ.-1 వాటర్ సప్లై వారి పరిధిలోని మంచినీటి పైపులైన్లు లీకేజీల మరమ్మత్తులు నిర్వహణ నిమిత్తము సప్లై చేయుటకు తయారు చేసిన అంచనా ఖర్చు రూ.32,55,000.00 లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ 2018-19 బడ్జెట్ నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీస్ సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఇ6.-111324/2018)

6/96- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 ఇంజనీరింగ్ విభాగములో ఎ.ఇ.-2 వాటర్ సప్లై మరియు యు.జి.డి. పరిధిలో గల 7 రిజర్వాయర్లు, 6 పంపింగ్ బూస్టర్లు నిర్వహణ మరియు 8 ఎలక్షన్ డివిజన్ పరిధిలోని నీటి సరఫరా నెట్ వర్క్ నిర్వహణకు అవసరమైన శాశ్వత సిబ్బంది లేనందున క్రింద తెలియచేయబడిన కాంట్రాక్టు లేబరుతో వాటర్ సప్లై నిర్వహించబడుచున్నది.

| | | | | |
|---|---|---|---|---|
| ఎ.ఇ.-2 వాటర్ సప్లై- | - | అన్ స్కిల్డ్ లేబరు | - | 23 |
| | | **మొత్తము** | - | **23** |

సదరు ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లై అగ్రిమెంట్ ది.31-03-2018 వ తేదీతో ముగియుచున్నది. ది.01-04-2018వ తేది నుండి ది.31-03-2019వ తేది వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు (12 నెలలు) గాను 23 మంది కాంట్రాక్టు లేబరు ఎ.ఇ.-2 వాటర్ సప్లై మరియు యు.జి.డి. పరిధిలో గల 7 రిజర్వాయర్లు, 6 పంపింగ్ బూస్టర్లు నిర్వహణ మరియు 8 ఎలక్షన్ డివిజన్ పరిధిలోని నీటి సరఫరా నెట్ వర్క్ నిర్వహణ నిమిత్తము సప్లై చేయుటకు తయారు చేసిన అంచనా ఖర్చు రూ.37,46,000.00 లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ 2018-19 బడ్జెట్ నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీస్ సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఇ6-111329/2018)

7/97- విజయవాడ నగర పాలక సంస్థ లో మొత్తము 4 హెల్త్ విజిటర్ పోస్టులు ప్రభుత్వము వారిచే మంజూరు చేయబడినవి. ప్రస్తుతము ముగ్గురు మాత్రమే హెల్త్ విజిటర్స్ గా పనిచేయుచున్నారు, శ్రీమతి పి.విజయ కుమారి, హెల్త్ విజిటర్ ది.31-03-2018 న పదవీ విరమణ చేసినందున సదరు హెల్త్ విజిటర్ పోస్టు ఖాళీ ఏర్పడినది.

ప్రభుత్వము వారి నియమ నిబంధనల ప్రకారము మూడు సంవత్సరములు మెటర్నిటీ అసిస్టెంట్ గా పని చేసిన వారు హెల్త్ విజిటర్ పోస్టును ప్రమోషన్ ద్వారా పొందుటకు అర్హులు. శ్రీమతి కె.శంకర కుమారి విజయవాడ నగర పాలక సంస్థలో ది.07-01-1989 నుండి మెటర్నిటీ అసిస్టెంట్ గా విధులు నిర్వహించుచున్నది. ఆమె మిగిలిన వారి కన్నా సీనియర్ మరియు ఆమె పై ఎటువంటి అభియోగములు లేవు, ఆమె హెల్త్ విజిటర్ గా పదోన్నతి కల్పించుటకు అర్హురాలై ఉన్నది.

కావున, శ్రీమతి కె.శంకర కుమారి, మెటర్నిటీ అసిస్టెంట్ ను ప్రస్తుతము ఖాళీగా వున్న హెల్త్ విజిటర్ పోస్టు లో పదోన్నతి కల్పించి హెల్త్ విజిటర్ గా నియమించుటకు తగు నిర్ణయము చేయవలసినదిగా స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(F1-110442/17)

8/98- విజయవాడ నగర పాలక సంస్థ లో పి.హెచ్ వర్కరుగా పనిచేయుచున్న శ్రీ కె.శివయ్య, కోడ్ నెం.4804 తన భార్య అయిన శ్రీమతి కె.చిన్నమ్మ అత్యవసర వైద్య ఖర్చులు అనగా "**Atherosclerotic Heart Disease, Acute Inferior Wall MI, Fair LV Systolic Dysfunction, S/p Emergency CAG (10.09.2017) DVD., S/p Primary PTCA with DES to LCX (10.09.2017), Systematic Hyperternsion, NIDDM**" నిమిత్తం Dr.Ramesh Cardiac and Multi Specialty Hospital Pvt. Ltd., విజయవాడ నందు ది .10-09-2017 నుండి ది.13-09-2017 వరకు మొత్తము రూ.2,09,550/-లు ఖర్చు అయినదనియు సదరు మొత్తము రీయింబర్సు చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు బిల్లులను ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డా.ఎన్.టి.ఆర్ వైద్యసేవ ట్రస్ట్, గుంటూరు వారికి స్క్రూటినీ నిమిత్తము పంపగా సదరు బిల్లులను పరిశీలించి ప్రభుత్వం వారి ఉత్తర్వులు, G.O.MS.NO. 74, HM & FW(K1) DEPT, Dt. 15.03.2005 / G.O Ms No.180, HM&FW (K1) Dept. dt.11-05-2006 / G.O.Ms No.105 HM&FW (K1) Dept. dt.09-04-2007 / G.O.Ms No.68 HM&FW (K1) Dept. dt.28-03-2011 ప్రకారము రూ.1,05,225/-లు చెల్లించవచ్చునని వారి లేఖ నెంబర్ Lr. No.APMR14757/Dr.NTRVST/MR/2018, Dt.24-01-2018 ద్వారా తెలియజేసినారు .

కావున, శ్రీ కె.శివయ్య, పి.హెచ్ వర్కరు, కోడ్ నెం.4804 గారి భార్య అయిన శ్రీమతి కె.చిన్నమ్మ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1,05,225/-లు అక్షరాల ఒక లక్ష ఐదు వేల రెండు వందల ఇరవై ఐదు రూపాయలు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది .

(F12-143043/2017)

9/99- విజయవాడ నగర పాలక సంస్థ లో పి.హెచ్ వర్కర్ గా పనిచేయుచున్న శ్రీమతి సి.హెచ్.సావిత్రి తన అత్యవసర వైద్య ఖర్చులు అనగా "**CAD HTN DM**" నిమిత్తం Dr.Ramesh Cardiac and Multispecialty Hospital, Vijayawada నందు ది.06-02-2016 నుండి ది.13-02-2016 వరకు మొత్తము రూ.53,669/-లు ఖర్చు అయినదనియూ సదరు మొత్తము రీయింబర్సు చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు బిల్లులను ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ,డా.ఎన్.టి.ఆర్ వైద్యసేవ ట్రస్ట్, గుంటూరు వారికి స్క్రూటినీ నిమిత్తము పంపగా సదరు బిల్లులను పరిశీలించి ప్రభుత్వం వారి ఉత్తర్వులు, G.O.MS.NO. 74, HM & FW(K1) DEPT, Dt. 15.03.2005 / G.O Ms No.180, HM&FW (K1) Dept. dt.11-05-2006 / G.O.Ms No.105 HM&FW (K1) Dept. dt.09-04-2007 / G.O.Ms No.68 HM&FW (K1) Dept. dt.28-03-2011 ప్రకారము రూ.49,504/-లు మాత్రమే చెల్లించవచ్చునని వారి లేఖ నెంబర్ Lr.No. APMR16201/Dr.NTRVST/MR/2018, Dt.08.03.2018 ద్వారా తెలియజేసినారు .

కావున, శ్రీమతి సిహెచ్.సావిత్రి, పి.హెచ్ వర్కర్, కోడ్ నెం.3171 గారికి తన వైద్య ఖర్చుల నిమిత్తము రూ.49,504/-లు (అక్షరాల నలుబది తొమ్మిది వేల ఐదు వందల నాలుగు రూపాయలు మాత్రమే) చెల్లించుటకు గాను స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది .

(F5-119329/2017)

10/100- ది:31-03-2017న రిటైర్ అయిన శ్రీమతి ముత్యాల చిన కుంచమ్మ, పి.హెచ్ వర్కరు, కోడ్ నెం.3063 నకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం. Lr.S.A.No. MC/004807/P2/2017-18, dt.30-01-2018, నందు ఈ దిగువన తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.20,135/-లు చొప్పున ది: 01-04-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.20,135/-లు చొప్పున రిటైర్ అయిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది: 30.06.2022 వరకు ఏది ముందైతే అంతవరకు తదుపరి ది: 01.07.2022 నుండి నెలకు రూ.12,081/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాల పన్నెండు వేల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50/5/7/8/9 ప్రకారము చెల్లించవలెను.

కావున, సదరు పింఛను లాభములు శ్రీమతి ముత్యాల చిన కుంచమ్మ, రిటైర్డ్ పి.హెచ్ వర్కరు, కోడ్ నెం.3063 నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి. F12- 104662/2018)

11/101 - విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.30-04-2018 నుండి ది.06-05-2018వ తేదీ వరకు మరియు ది.07-05-2018 నుండి ది.13-05-2018తో ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జత పరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,

స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,

,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,

,, అందరు అధికారులకు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,

,, కమీషనరు గారి టేబులునకు,

,, నోటీసు బోర్డునకు.

ది.25-05-2018 శుక్రవారం సాయంత్రం గం.04-30 ని.లకు జరుగు
స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు
మేయరు గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

***

12/102- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలోని వాటర్ సప్లయ్ విభాగము నందు **రిజర్వాయర్ల వద్ద వాచ్ మెన్** విధులు నిర్వర్తించుటకు, పైపు లైను మరమ్మత్తులు చేయుటకు, రిజర్వాయరులు శుభ్రపరుచుటకు గాను 31 మంది కాంట్రాక్టు వర్కర్లను వినియోగించుట జరుగుచున్నది.

ప్రస్తుతం ఉన్న 31 మంది యొక్క కాంట్రాక్టు వర్కర్ల కాలపరిమితి ది.31-03-2018 తో ముగిసియున్నందున, వీరి యొక్క సేవలు మరియొక 12 నెలల పాటు కొనసాగించవలసియున్నది. అనగా ది.01.04.2018 నుండి ది.31.03.2019 వరకు వేతనాలు చెల్లించుటకు తయారు చేసిన రూ.49,90,000/-లు అంచనాల వివరములు ఈ క్రింద తెలియపరచడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | వివరములు | నెలకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము |
|---|---|---|---|---|
| 1 | వాచ్ మెన్ (31) | 31X 12 నెలలు =372 పని నెలలు | 11000.00 | 4092000.00 |
| | Add ఇ.ఎస్.ఐ @ 4.75% | | | 194370.00 |
| | Add ప్రావిడెంట్ ఫండ్ @ 13.36% | | | 546691.00 |
| | Add Provision for Contractor commission | | | 156000.00 |
| | | | Total | 4989061.00 |
| | | | **Or Say** | **4990000.00** |

కావున, పైన పేర్కొనబడిన 31 మంది కాంట్రాక్టు వర్కర్ల యొక్క వేతనాలు చెల్లించుటకు గాను తయారు చేసిన అంచనా వ్యయం రూ.49,90,000/-లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీస్ సూచన చదవటమైనది.

(Rc.EE3-120219/2018)

13/103- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలోని AE-5 **వాటర్ సప్లయ్** విభాగము నందు దిగువ స్థాయి ఉద్యోగుల రిటైర్మెంటు కారణంగాను, మరియు కొత్తగా వేయబడిన మంచి నీటి పైప్ లైన్లు నిర్వహణ నిమిత్తం 31 మంది కాంట్రాక్టు వర్కర్లను వినియోగించుట జరుగుచున్నది.

ప్రస్తుతం ఉన్న 31 మంది యొక్క కాంట్రాక్టు వర్కర్ల కాలపరిమితి ది.31-03-2018 తో ముగిసియున్నందున వీరి యొక్క సేవలు మరియొక 12 నెలల పాటు కొనసాగించవలసియున్నది. అనగా ది.01.04.2018 నుండి ది.31.03.2019 వరకు వేతనాలు చెల్లించుటకు తయారు చేసిన రూ.49,90,000/-లు అంచనాల వివరములు ఈ క్రింద తెలియపరచడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | వివరములు | నెలకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము |
|---|---|---|---|---|
| 1 | వాటర్ సప్లయ్ (31) | 31 X 12 నెలలు = 372 పని నెలలు | 11000.00 | 4092000.00 |
| | Add ఇ.ఎస్.ఐ @ 4.75% | | | 194370.00 |
| | Add ప్రావిడెంట్ ఫండ్ @ 13.36% | | | 546691.00 |
| | Add Provision for Contractor commission | | | 156000.00 |
| | | | Total | 4989061.00 |
| | | | **Or Say** | **4990000.00** |

కావున, పైన పేర్కొనబడిన 31 మంది కాంట్రాక్టు వర్కర్ల యొక్క వేతనాలు చెల్లించుటకు గాను తయారు చేసిన అంచనా వ్యయం రూ.49,90,000/-లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీస్ సూచన చదవటమైనది.

(Rc.EE3-120221/2018)

14/104- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలోని **AE-5 *యు.జి.డి*** విభాగము నందు దిగువ స్థాయి ఉద్యోగుల రిటైర్మెంటు కారణంగాను, మరియు కొత్తగా వేయబడిన భూగర్భ మురుగు నీటి పారుదల లైన్లు నిర్వహణ నిమిత్తం 25 మంది కాంట్రాక్టు వర్కర్లను వినియోగించుట జరుగుచున్నది.

ప్రస్తుతం ఉన్న 25 మంది యొక్క కాంట్రాక్టు వర్కర్ల కాలపరిమితి ది.31-03-2018 తో ముగిసియున్నందున వీరి యొక్క సేవలు మరియొక 12 నెలల పాటు కొనసాగించవలసియున్నది. అనగా ది.01.04.2018 నుండి ది.31.03.2019 వరకు వేతనాలు చెల్లించుటకు తయారు చేసిన రూ.40,63,000/-లు అంచనాల వివరములు ఈ క్రింద తెలియపరచడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | వివరములు | నెలకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము |
|---|---|---|---|---|
| 1 | ***యు.జి.డి*** (25) | 25 X 12 నెలలు = 300 పని నెలలు | 11000.00 | 3300000.00 |
| | Add ఇ.ఎస్.ఐ @ 4.75% | | | 156750.00 |
| | Add ప్రావిడెంట్ ఫండ్ @ 13.36% | | | 440880.00 |
| | Add Provision for Contractor commission @ 5.00% | | | 165000.00 |
| | | | Total | 4062630.00 |
| | | | **Or Say** | **4063000.00** |

కావున, పైన పేర్కొనబడిన 25 మంది కాంట్రాక్టు వర్కర్ల యొక్క వేతనాలు చెల్లించుటకు గాను తయారు చేసిన అంచనా వ్యయం రూ.**40,63,000**/-లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీస్ సూచన చదవటమైనది.

(Rc.EE3-120223/2018)

15/105- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలోని AE-6 **వాటర్ సప్లయ్** విభాగము నందు దిగువ స్థాయి ఉద్యోగుల రిటైర్మెంటు కారణంగాను, మరియు కొత్తగా వేయబడిన మంచి నీటి పైప్ లైన్లు నిర్వహణ నిమిత్తం 31 మంది కాంట్రాక్టు వర్కర్లను వినియోగించుట జరుగుచున్నది.

ప్రస్తుతం ఉన్న 31 మంది యొక్క కాంట్రాక్టు వర్కర్ల కాలపరిమితి ది.31-03-2018 తో ముగిసియున్నందున వీరి యొక్క సేవలు మరియొక 12 నెలల పాటు కొనసాగించవలసియున్నది. అనగా ది.01.04.2018 నుండి ది.31.03.2019 వరకు వేతనాలు చెల్లించుటకు తయారు చేసిన రూ.49,90,000/-లు అంచనాల వివరములు ఈ క్రింద తెలియపరచడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | వివరములు | నెలకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము |
|---|---|---|---|---|
| 1 | వాటర్ సప్లయ్ (31) | 31 X 12 నెలలు = 372 పని నెలలు | 11000.00 | 4092000.00 |
| | Add ఇ.ఎస్.ఐ @ 4.75% | | | 194370.00 |
| | Add ప్రావిడెంట్ ఫండ్ @ 13.36% | | | 546691.00 |
| | Add Provision for Contractor commission | | | 156000.00 |
| | | | Total | 4989061.00 |
| | | | **Or Say** | **4990000.00** |

కావున, పైన పేర్కొనబడిన 31 మంది కాంట్రాక్టు వర్కర్ల యొక్క వేతనాలు చెల్లించుటకు గాను తయారు చేసిన అంచనా వ్యయం రూ.49,90,000/-లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీస్ సూచన చదవటమైనది.

(Rc.EE3-120225/2018)

16/106- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలోని **AE-6** ***యు.జి.డి*** విభాగము నందు దిగువ స్థాయి ఉద్యోగుల రిటైర్మెంటు కారణంగాను, మరియు కొత్తగా వేయబడిన భూగర్భ మురుగు నీటి పారుదల లైన్లు నిర్వహణ నిమిత్తం 25 మంది కాంట్రాక్టు వర్కర్లను వినియోగించుట జరుగుచున్నది.

ప్రస్తుతం ఉన్న 25 మంది యొక్క కాంట్రాక్టు వర్కర్ల కాలపరిమితి ది.31-03-2018 తో ముగిసియున్నందున వీరి యొక్క సేవలు మరియొక 12 నెలల పాటు కొనసాగించవలసియున్నది. అనగా ది.01.04.2018 నుండి ది.31.03.2019 వరకు వేతనాలు చెల్లించుటకు తయారు చేసిన రూ. 40,63,000/- లు అంచనాల వివరములు ఈ క్రింద తెలియపరచడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | వివరములు | నెలకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము |
|---|---|---|---|---|
| 1 | ***యు.జి.డి*** (25) | 25 X 12 నెలలు = 300 పని నెలలు | 11000.00 | 3300000.00 |
| | Add ఇ.ఎస్.ఐ @ 4.75% | | | 156750.00 |
| | Add ప్రావిడెంట్ ఫండ్ @ 13.36% | | | 440880.00 |
| | Add Provision for Contractor commission @ 5% | | | 165000.00 |
| | | | Total | 4062630.00 |
| | | | **Or Say** | **4063000.00** |

కావున, పైన పేర్కొనబడిన 25 మంది కాంట్రాక్టు వర్కర్ల యొక్క వేతనాలు చెల్లించుటకు గాను తయారు చేసిన అంచనా వ్యయం రూ.**40,63,000**/-లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీస్ సూచన చదవటమైనది.

(Rc.EE3-120230/2018)

17/107- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలోని ***ఎస్.టి.పి*** విభాగము నందు దిగువ స్థాయి ఉద్యోగుల రిటైర్మెంటు కారణంగాను, మరియు కొత్తగా నిర్మించబడిన ***ఎస్.టి.పి*** మరియు పంపుసెట్ మోటార్ల నిర్వహణ నిమిత్తం 17 మంది కాంట్రాక్టు వర్కర్లను వినియోగించుట జరుగుచున్నది.

ప్రస్తుతం ఉన్న 17 మంది యొక్క కాంట్రాక్టు వర్కర్ల కాలపరిమితి ది.31-03-2018 తో ముగిసియున్నందున వీరి యొక్క సేవలు మరియొక 12 నెలల పాటు కొనసాగించవలసియున్నది. అనగా ది.01.04.2018 నుండి ది.31.03.2019 వరకు వేతనాలు చెల్లించుటకు తయారు చేసిన రూ.34,22,000/-లు అంచనాల వివరములు ఈ క్రింద తెలియపరచడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | వివరములు | ఒక రోజుకు నిర్ణయించబడిన వేతనం రూ. | నెలకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | **స్కిల్డ్ (8)** | 8 X 365 రోజులు = 2920 రోజులు | 545.00 | - | 1591400.00 |
| 2 | **అన్ స్కిల్డ్ (9)** | 9 X 12 నెలలు =108 పని నెలలు | - | 11000.00 | 1188000.00 |
| | | | | | 2779400.00 |
| | Add ఇ.ఎస్.ఐ @ 4.75% | | | | 132022.00 |
| | Add ప్రావిడెంట్ ఫండ్ @ 13.36% | | | | 371328.00 |
| | Add Provision for Contractor commission@ 5.00 % | | | | 138970.00 |
| | | | | Total | 3421720.00 |
| | | | | **Or Say** | **3422000.00** |

కావున, పైన పేర్కొనబడిన 17 మంది కాంట్రాక్టు వర్కర్ల యొక్క వేతనాలు చెల్లించుటకు గాను తయారు చేసిన అంచనా వ్యయం రూ.34,22,000/-లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీస్ సూచన చదవటమైనది.

(Rc.EE3-120235/2018)

18/108- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలోని **AE–II *ఎలక్ట్రికల్*** విభాగము నందు దిగువ స్థాయి ఉద్యోగుల రిటైర్మెంటు కారణంగాను, మరియు కొత్తగా వేయబడిన మంచి నీటి పంపుసెట్ మోటార్ల నిర్వహణ నిమిత్తం 15 మంది కాంట్రాక్టు వర్కర్లను వినియోగించుట జరుగుచున్నది.

ప్రస్తుతం ఉన్న 15 మంది యొక్క కాంట్రాక్టు వర్కర్ల కాలపరిమితి ది.31-03-2018 తో ముగిసియున్నందున వీరి యొక్క సేవలు మరియొక 12 నెలల పాటు కొనసాగించవలసియున్నది. అనగా ది.01.04.2018 నుండి ది.31.03.2019 వరకు వేతనాలు చెల్లించుటకు తయారు చేసిన రూ.24,38,000/-లు అంచనాల వివరములు ఈ క్రింద తెలియపరచడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | వివరములు | నెలకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము |
|---|---|---|---|---|
| 1 | AE–II ఎలక్ట్రికల్ వాటర్ సప్లయ్ (15) | 15 X 12 నెలలు = 180 పని నెలలు | 11000.00 | 1980000.00 |
| | Add ఇ.ఎస్.ఐ @ 4.75% | | | 94050.00 |
| | Add ప్రావిడెంట్ ఫండ్ @ 13.36% | | | 264528.00 |
| | Add Provision for Contractor commission @ 5.00% | | | 99000.00 |
| | | | Total | 2437578.00 |
| | | | **Or Say** | **2438000.00** |

కావున, పైన పేర్కొనబడిన 15 మంది కాంట్రాక్టు వర్కర్ల యొక్క వేతనాలు చెల్లించుటకు గాను తయారు చేసిన అంచనా వ్యయం రూ.24,38,000/-లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీస్ సూచన చదవటమైనది.

(Rc.EE3-120238/2018)

19/109- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలోని **AE–II *ఎలక్ట్రికల్*** విభాగము నందు దిగువ స్థాయి ఉద్యోగుల రిటైర్మెంటు కారణంగాను, మరియు కొత్తగా వేయబడిన భూగర్భ మురుగు నీటి పంపుసెట్ మోటార్ల నిర్వహణ నిమిత్తం 30 మంది కాంట్రాక్టు వర్కర్లను వినియోగించుట జరుగుచున్నది.

ప్రస్తుతం ఉన్న 30 మంది యొక్క కాంట్రాక్టు వర్కర్ల కాలపరిమితి ది.31-03-2018 తో ముగిసియున్నందున వీరి యొక్క సేవలు మరియొక 12 నెలల పాటు కొనసాగించవలసియున్నది. అనగా ది.01.04.2018 నుండి ది.31.03.2019 వరకు వేతనాలు చెల్లించుటకు తయారు చేసిన రూ.48,76,000/-లు అంచనాల వివరములు ఈ క్రింద తెలియపరచడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | వివరములు | నెలకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము |
|---|---|---|---|---|
| 1 | AE–II ఎలక్ట్రికల్ ***యు.జి.డి*** (30) | 30 X 12 నెలలు = 360 పని నెలలు | 11000.00 | 3960000.00 |
| | Add ఇ.ఎస్.ఐ @ 4.75% | | | 188100.00 |
| | Add ప్రావిడెంట్ ఫండ్ @ 13.36% | | | 529056.00 |
| | Add Provision for Contractor commission @ 5.00% | | | 198000.00 |
| | | | Total | 4875156.00 |
| | | | **Or Say** | 4876000.00 |

కావున, పైన పేర్కొనబడిన 30 మంది కాంట్రాక్టు వర్కర్ల యొక్క వేతనాలు చెల్లించుటకు గాను తయారు చేసిన అంచనా వ్యయం రూ.48,76,000/-లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీస్ సూచన చదవటమైనది.

(Rc.EE3-120240/2018)

20/110- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలోని AE-II ***ఎలక్ట్రికల్*** విభాగము నందు దిగువ స్థాయి ఉద్యోగుల రిటైర్మెంటు కారణంగాను, వాటర్ సప్లై పంపుసెట్ మోటార్ల మరియు భూగర్భ మురుగు నీటి పంపుసెట్ మోటార్ల నిర్వహణ నిమిత్తం 20 మంది స్కిల్డ్ కాంట్రాక్టు వర్కర్లను వినియోగించుట జరుగుచున్నది.

ప్రస్తుతం ఉన్న 20 మంది యొక్క కాంట్రాక్టు వర్కర్ల కాలపరిమితి ది.31-03-2018 తో ముగిసియున్నందున వీరి యొక్క సేవలు మరియొక 12 నెలల పాటు కొనసాగించవలసియున్నది. అనగా ది.01.04.2018 నుండి ది.31.03.2019 వరకు వేతనాలు చెల్లించుటకు తయారు చేసిన రూ.48,98,000/-లు అంచనాల వివరములు ఈ క్రింద తెలియపరచడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | వివరములు | ఒక రోజుకు నిర్ణయించబడిన వేతనం రూ | అంచనా మొత్తము |
|---|---|---|---|---|
| 1 | **స్కిల్డ్ (20)** | 20 X 365 రోజులు = 7300 రోజులు | 545.00 | 3978500.00 |
| | Add ఇ.ఎస్.ఐ @ 4.75% | | | 188979.00 |
| | Add ప్రావిడెంట్ ఫండ్ @ 13.36% | | | 531528.00 |
| | Add Provision for Contractor commission @ 5.00 % | | | 198925.00 |
| | Total | | | 4897932.00 |
| | | | **Or Say** | **4898000.00** |

కావున, పైన పేర్కొనబడిన 20 మంది కాంట్రాక్టు వర్కర్ల యొక్క వేతనాలు చెల్లించుటకు గాను తయారు చేసిన అంచనా వ్యయం రూ.48,98,000/-లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీస్ సూచన చదవటమైనది.

(Rc.EE3-120241/2018)

21/111- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలోని 20 MLD ***ఎస్.టి.పి*** విభాగము నందు దిగువ స్థాయి ఉద్యోగుల రిటైర్మెంటు కారణంగాను, మరియు కొత్తగా నిర్మించబడిన ***ఎస్.టి.పి*** మరియు పంపుసెట్ మోటార్ల నిర్వహణ నిమిత్తం 11 మంది కాంట్రాక్టు వర్కర్లను వినియోగించుట జరుగుచున్నది.

ప్రస్తుతం ఉన్న 11 మంది యొక్క కాంట్రాక్టు వర్కర్ల కాలపరిమితి ది.31-03-2018 తో ముగిసియున్నందున వీరి యొక్క సేవలు మరియొక 12 నెలల పాటు కొనసాగించవలసియున్నది. అనగా ది.01.04.2018 నుండి ది.31.03.2019 వరకు వేతనాలు చెల్లించుటకు తయారు చేసిన రూ.21,18,000/-లు అంచనాల వివరములు ఈ క్రింద తెలియపరచడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | వివరములు | ఒక రోజుకు నిర్ణయించబడిన వేతనం రూ. | నెలకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | **స్కిల్డ్ (4)** | 4 X 365 రోజులు =1460 రోజులు | 545.00 | - | 795700.00 |
| 2 | **అన్ స్కిల్డ్ (7)** | 7 X 12 నెలలు = 84 పని నెలలు | - | 11000.00 | 924000.00 |
| | | | | | 1719700.00 |
| | Add ఇ.ఎస్.ఐ @ 4.75% | | | | 81686.00 |
| | Add ప్రావిడెంట్ ఫండ్ @ 13.36% | | | | 229752.00 |
| | Add Provision for Contractor commission@ 5.00 % | | | | 85985.00 |
| | | | | Total | 2117123.00 |
| | | | | **Or Say** | **2118000.00** |

కావున, పైన పేర్కొనబడిన 11 మంది కాంట్రాక్టు వర్కర్ల యొక్క వేతనాలు చెల్లించుటకు గాను తయారు చేసిన అంచనా వ్యయం రూ.21,18,000/-లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీస్ సూచన చదవటమైనది.

(Rc.EE3-120242/2018)

22/112- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలోని 46 MLD **వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్** విభాగము నందు విధుల నిర్వహణ నిమిత్తం 6 మంది కాంట్రాక్టు వర్కర్లను వినియోగించుట జరుగుచున్నది.

ప్రస్తుతం ఉన్న 6 మంది యొక్క కాంట్రాక్టు వర్కర్ల కాలపరిమితి ది.31-03-2018 తో ముగిసియున్నందున వీరి యొక్క సేవలు మరియొక 12 నెలల పాటు కొనసాగించవలసియున్నది. అనగా ది.01.04.2018 నుండి ది.31.03.2019 వరకు వేతనాలు చెల్లించుటకు తయారు చేసిన రూ.13,05,000/-లు అంచనాల వివరములు ఈ క్రింద తెలియపరచడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | వివరములు | ఒక రోజుకు నిర్ణయించబడిన వేతనం రూ. | నెలకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | **స్కిల్డ్ (4)** | 4 X 365 రోజులు =1460 రోజులు | 545.00 | - | 795700.00 |
| 2 | **అన్ స్కిల్డ్ (2)** | 2 X 12 నెలలు = 24 పని నెలలు | - | 11000.00 | 264000.00 |
| | | | | | 1059700.00 |
| | Add ఇ.ఎస్.ఐ @ 4.75% | | | | 50336.00 |
| | Add ప్రావిడెంట్ ఫండ్ @ 13.36% | | | | 141576.00 |
| | Add Provision for Contractor commission@ 5.00 % | | | | 52985.00 |
| | | | | Total | 1304597.00 |
| | | | | **Or Say** | **1305000.00** |

కావున, పైన పేర్కొనబడిన 6 మంది కాంట్రాక్టు వర్కర్ల యొక్క వేతనాలు చెల్లించుటకు గాను తయారు చేసిన అంచనా వ్యయం రూ.13,05,000/-లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీస్ సూచన చదవటమైనది.

(Rc.EE3-120243/2018)

23/113- శ్రీమతి వి.నాగమణి, రిటైర్డ్ సూపరింటెండెంట్, PPO No.2430 గారు, తన అర్జీ నందు, తన భర్త. శ్రీ కె.వి.రాఘువరావు గారికి "CAD, effort angina (de novo), TMT+ve, normal LVEF, he underwent Coronary Angiorgramon 18-08-2017-TVD (distal LAD, LCX and RCA disease" ట్రీట్మెంట్ నిమిత్తము, ది.18-08-2017 న ఆయుష్ హాస్పిటల్, విజయవాడ నందు ఇన్ పేషంటుగా చేర్చి, ట్రీట్ మెంటు చేయించినందున అయిన ఖర్చు మొత్తము రూ.14,180/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సదరు హాస్పిటల్ వారిచే ఇవ్వబడిన బిల్లులను మరియు సంబంధిత ధృవీకరణ పత్రములను జతపరిచినారు.

సదరు అర్జీ, హాస్పిటల్ వారిచే ఇవ్వబడిన బిల్లులను మరియు సంబంధిత ధృవీకరణ పత్రములను, స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్ సి. నెం. 278/MR/G6-II/18 నందు శ్రీమతి వి.నాగమణి, రిటైర్డ్ సూపరింటెండెంట్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించదగు మొత్తము రూ.12,000/-లు, ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.ఓ.యం.యస్.నెం.74, H.M.& F.W(K1) డిపార్టుమెంటు తేది.15-03-2005లను అనుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.12,000/-లను (పన్నెండు వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా, శ్రీమతి వి.నాగమణి, రిటైర్డ్ సూపరింటెండెంట్ గారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ, స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

Rc.C11-102860/2018, (E.No.337420/2018).

24/114- శ్రీ యు.శివయ్య, రిటైర్డ్ వర్కు ఇనస్పెక్టర్, PPO No.3244 గారు తన అర్జీ నందు, తాను ది.13-11-2017 నుండి ది.14-11-2017 వరకు, సూరపనేని ఐ హాస్పటల్, విజయవాడ నందు ఇన్ పేషంట్ గా చేరి, "Cataract in Right Eye" కు ట్రీట్ మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.16,928/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ, సదరు, హాస్పిటల్ వారిచే ఇవ్వబడిన బిల్లులను మరియు సంబంధిత ధృవీకరణ పత్రములను జతపరచినారు.

